





అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -12 శనివారం 8 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# గుజరాత్ మోడల్ కాదు

# తెలంగాణ రైజింగ్



## ఇండియా టుడే సదుస్సులో రేవంత్ రెడ్డి

**దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే... డీలిమిటేషన్**

**దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని వెల్లడి**

**ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రంలోనూ అధికారంలో లేదని వివరణ**

**ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,మార్చి7(జర్నలిస్టు వార్త): దక్షిణాది రాష్ట్రాపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళమిగతాది 2లో...

## గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం

### పాల్గొననున్న ప్రధాని మోడీ



గాంధీనగర్, మార్చి7(జర్నలిస్టు వార్త): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమెన్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే ఈ కార్యక్రమంలో కేవలం మహిళా పోలీసు సిబ్బందితో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నటుమిగతాది 2లో...

## డీలిమిటేషన్ పై రాజుకుంటున్న నిప్పు



**ఏడు రాష్ట్రాల సీఎంలకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ**

**డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి**

**బాహాటంగా వ్యతిరేకిస్తున్న స్టాలిన్**

**22న చెన్నైలో జాయింట్ యాక్షన్ సమావేశం**

**వైసీపీ, బీఆర్ఎస్ లకు కూడా ఆహ్వానం**

మార్చి7(జర్నలిస్టు వార్త): లోక్ సభ స్థానాల పునర్ విభజన (డీలిమిటేషన్) అంశం దక్షిణాది రాష్ట్రాల్లో కాక పుట్టిస్తోంది. డీలిమిటేషన్ జరిగితే దక్షిణ భారతదేశంలో లోక్ సభ సీట్ల సంఖ్య తగ్గుతుందని.... జనాభా ఎక్కువగా ఉండే ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య పెరుగుతుందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ కు మిగతాది 2లో...

## మహిళలఆర్థికాభివృద్ధి ప్రత్యేక చర్యలు

**మహిళలను వ్యాపారులను చేసేందుకు ప్రణాళికలు**

**మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

**: మంత్రి సీతక్క**



## రాష్ట్రానికి రక్షణ కవచం బిఆర్ఎస్సే



**ఏప్రిల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం**

**తెలంగాణ సమాజంగర్వించేలా వేడుకలు**

**రాష్ట్ర ప్రజలంతా భాగస్వాములే**

**పార్టీ ముఖ్య నేతలతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్**

**ఎనిమిది గంటల పాటు సుదీర్ఘంగా సాగిన సమావేశం**

## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

**మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి**

**మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన**

**వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు**



## జర్నలిస్ట్ వార్త కథనానికి స్పందన

# కదిలొచ్చిన ఐకెపి కార్యాలయ అధికారులు

- శ్రీనిధి నిధుల దుర్వినియోగంపై విచారణ - అక్రమాలకు పాల్పడితే ఎవరిని సహించేది లేదు
- విచారణ అనంతరం చట్టపరంగా శిక్షలు తప్పవు - నిధులు రికవరీ తప్పక చేస్తాము




### స్త్రీనిధి రుణాలు గోల్ మాల్..



కల్లూరు/మార్చి 7(జర్నలిస్ట్ వార్త): అనునిత్యం ప్రజల పక్షాన పోరాడుతూ జర్నలిస్ట్ వార్త దిన పత్రిక ఖచ్చితమైన వార్త కథనాలు ప్రచరితం చేస్తుంది. అతి తక్కువ సమయంలోనే ఎక్కువ కథనాలు ప్రచురించి, ఎక్కువ ఆదరణ సంపాదించుకుంది. ప్రస్తుతం జర్నలిస్ట్ వార్త ప్రత్యేక కథనానికి మరో స్పందన లభించింది. కల్లూరు ఐకెపి కార్యాలయంలో శ్రీనిధి కోట్ల రూపాయల స్వాహా అనే ప్రత్యేక కథనం ప్రచురితమైంది. శుక్రవారం ఆ వార్త కథనానికి ఐకెపి ప్రాజెక్టు డైరెక్టర్ విచారణకు ఆదేశించారు. దీంతో అసిస్టెంట్ డిఆర్డిఏ ఎండి. నూరుద్దీన్, శ్రీనిధి రీజినల్ మేనేజర్ రవీంద్ర నాయక్ ఉన్నతాధికారుల సమక్షంలో విచారణ కొనసాగించి స్పందించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని 45 వివో గ్రూపులకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విచారణ అధికారులు మాట్లాడుతూ అవినీతికి పాల్పడినవారు ఎవరైనా సరే..? ఉద్వేక్షించేది లేదన్నారు. అలాంటి నిధుల దుర్వినియోగం చట్టపరమైన నేరం అన్నారు. తప్పు చేసిన ఎవరికైన చర్యలు తప్పక ఉంటాయని చెప్పారు. ఈ ఘటనలో భాగంగా జిల్లా అధికారుల ఆదేశాలతో మండల వ్యాప్తంగా సమగ్ర ఆడిట్ నిర్వహించి సంఘ సభ్యులకు అన్యాయం జరగకుండా చూస్తామన్నారు. రుణాల అవకతవకల విషయంలో రికవరీ చర్యలు తప్పక చేపడుతామని అన్నారు. సంఘాలలో ఉంటున్న సభ్యులు నష్టపోకుండా, హార్దికంగా వారి ఎదుగుదలే లక్ష్యంగా వెలుగు కార్యాలయం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ఏపీఎం బీరవెల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# గుజరాత్ మోడల్ కాదు తెలంగాణ రైజింగ్

(మొదటి పేజి తరువాయి)

'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్లు డీలిమిటేషన్ పక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా
ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ది జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫ్రాస్టక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# మహిళలఆర్థికాభివృద్ధి ప్రత్యేక చర్యలు


,హైదరాబాద్:మార్చి7(జర్నలిస్టు వార్త):
– మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, అన్ని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అదానీ అంబానీలకు ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రెజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, విద్యార్థులు, సిబ్బంది, సెర్ప్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపీఎంలు హాజరయ్యారు. ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్‌ను సీతక్క ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు ప్రముఖులను మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి



కారణంగా నిలిచింది. భూగర్భం నుంచి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం. మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు ఎమ్మెల్యేలు మంత్రులు ఐఏఎస్‌లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు.కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో ఆవలోకనం చేసుకోవాలి. మహిళలకు సమానత్వం, సమాన అవకాశాలు రావాలి. లింగ అంతరాలను తుంచితినే సమాజంలో సమానత్వం. శారీరకంగా మహిళలకు ఎన్నో ప్రతికూలతలు ఉన్నాయి.వాటన్నిటినీ అధిగమించి మహిళలు మందంజ వేస్తున్నారు. మహిళల ప్రతికూలతలను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన జరగాలి' అని మంత్రి సీతక్క తెలిపారు. 'ఆదిశలో ప్రజా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. మహిళా అనుకూలంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. అనుభవజ్ఞులంతా సలహాలు సూచనలు చేస్తే, అనుగుణంగా నూతన విధానాన్ని రూపొందిస్తాం. లింగ సమానత్వాన్ని సాధించడంలో మహిళా సంఘాల పాత్ర గణనీయంగా ఉంది. మహిళా సంఘాలు మహిళలకు ఆర్థిక రక్షణతో పాటు సామాజిక భద్రత కల్పిస్తున్నాయి. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాలకు మించి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించాం. రూ. 20వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే.. రూ.22 వేల కోట్ల వరకు రుణ సౌకర్యం కల్పించాం. మహిళా తన కాళ్ల మీద తాను నిలబడాలి, రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో బలమైన శక్తిగా ఎదగాలి.రాజ్యాలు సొంతగా పాలన చేసేలా మహిళలు ఎదగాలి. మహిళలే అసలు సిసలు ఆర్థిక శాస్త్రవేత్తలు. పుస్తకాల ఆర్థిక శాస్త్రవేత్తలు ఎందరో ఉంటారు.. కానీ ఆచరణలో, కుటుంబ నిర్వహణలో మహిళలే అత్యున్నత ఆర్థికవేత్తలు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అతివలు అపూర్వ విజయాలు సాధిస్తున్నారు. మహిళా అభివృద్ధితోనే సమాజం ప్రగతి సాధిస్తుంది. వచ్చే మహిళా దినోత్సవం లోపు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రెండు మెట్లు ఎదిగేలా కృషిచేస్తాం" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయుని నేత్రదానం

- ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన మృతుడు
- దుఃఖంలో కూడా నేత్రదానానికి కృషి చేసిన కుటుంబ సభ్యులు
- అభినందించిన సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులు



**హనుమకొండ/మార్చి7(జర్నలిస్ట్ వార్త):** ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన విశ్రాంత ఉపాధ్యాయులు బవిరిశెట్టి సోమలింగం అనారోగ్యంతో కన్నుమూశారు. జీవితంలో ఎంతో మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించేలా కృషి చేసిన ఆయన ప్రస్తుతం మృతి చెందినప్పటికీ, ఆయనలోని అవయవాలు దానం చేసిన మనసున్నవారు. కళ్ళుదానం చేసి ఇద్దరు వ్యక్తులకు వెలుగులు ప్రసాదించారు. ప్రస్తుతం వారి కుటుంబ సభ్యులు హనుమకొండ జిల్లాలోని 100 ఫీట్ల రోడ్డులోని అమరావతి నగర్ లో నివాసం ఉంటున్నారు. కుటుంబ సభ్యులు కుమారులు బవిరిశెట్టి శశిధర్ ప్రసాద్, రవి, కొడళ్లు కురుణ, శ్వేత, స్వప్న విశ్రాంతి సమయంలో దూరమయ్యారని శోకసముద్రంలో పడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ తన నేత్రాలను ఇద్దరు అంధులకు దానం చేసి వెలుగులు ప్రసాదించేందుకు తమ కుటుంబ సభ్యులు సైతం సహకరించారు. నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపును ప్రసాధించవచ్చని, మృతుని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చౌదవరపు లింగమూర్తి అవగాన కల్పించారు. దింతో స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు. మృతుని భార్య అనంతమ్మ, కుమారులు బవిరిశెట్టి శశిధర్ ప్రసాద్, రవి, కొడళ్లు కురుణ, శ్వేత, స్వప్నలకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సరీల్లో వేసవి జాగ్రత్తలు పాటించాలి

- పర్వతగిరి ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్



**పర్వతగిరి/మార్చి 7(జర్నలిస్ట్ వార్త):** వేసవికాలం సమర్పించిన కారణంగా నర్సరీలో జాగ్రత్తలు పాటించాలని పర్వతగిరి మండల ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీనగర్, గోరు గుట్ట తండా, సోమారం, పర్వతగిరి, కల్లెడ గ్రామ పంచాయతీలలోని నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ మండలంలోని అన్ని నర్సరీలలో మొక్కల రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్క బాగ్ లోను నారు లేదా విత్తనాలు ఉండాలని ఆదేశించారు. ప్రతి రోజూ ఉదయం 7 లోపు సాయంత్రం 5 తర్వాత అన్ని బాగ్స్ తడిసేలా నీళ్లు పట్టాలని సూచించారు. అన్ని గ్రామాల్లో కనీసం 60 మంది కూలీలు పని చేయాలని చెప్పారు. లేబర్ రిపోర్టు తక్కువ ఉన్న గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట ఈసి రాజు, పంచాయతీ కార్యదర్శులు దయాకర్, రఘు, మాధవుడు, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్,మార్చి7(జర్నలిస్టు వార్త):: :తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.

# రాష్ట్రానికి రక్షణ కవచం బిఆర్ఎస్సే



హైదరాబాద్,మార్చి7(జర్నలిస్టు వార్త): బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం

(మొదటి పేజి తరువాయి)

ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక వరకూ ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కేవలం మహిళా పోలీసులే పహరా కాయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి భద్రత కల్పించేవారిలో ఐపీఎస్ అధికారుల నుంచి కానిస్టేబుళ్ల వరకూ 2,300 మందికి పైగా మహిళా పోలీసులు ఉంటారని మంత్రి తెలిపారు. అందులో 2,100 మందికిపైగా కానిస్టేబుళ్లు, 187 మంది ఎస్సైలు, 61 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 16 మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డీజీపీ ఉంటారని మంత్రి వివరించారు. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి, హోంశాఖ కార్యదర్శి అయిన నిపుణా తోరావణే భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదో అరుదైన రికార్డు కానుందని కూడా పేర్కొన్నారు.

# డీలిమిటేషన్ పై రాజుకుంటున్న నిప్పు

(మొదటి పేజి తరువాయి)

ససేమిరా అంటున్నారు. తమిళనాడులో కొత్త జంటలు వీలైనంత త్వరగా పిల్లలు కనాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా తమిళనాడు జనాభా పెరిగితే, డీలిమిటేషన్ లో లబ్ధి కలుగుతుందన్నది స్టాలిన్ ఆలోచన. ఈ క్రమంలో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. డీలిమిటేషన్ అంశంపై ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్ విభజనకు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలకు లేఖ రాశారు. మార్చి 22న చెన్నైలో జరిగే సంయుక్త కార్యాచరణ సమావేశానికి ఆయా రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించారు. ఈ జాయింట్ యాక్షన్ సమావేశానికి రావాలంటూ ఏడు రాష్ట్రాల విపక్ష నేతలకు కూడా స్టాలిన్ ఆహ్వానం పలికారు. స్టాలిన్ నుంచి ఆహ్వానం అందుకున్న పార్టీల్లో వైసీపీ, బీఆర్ఎస్ కూడా ఉన్నాయి. కేవలం రాజకీయ సంస్థలుగా కాకుండా... ప్రజల భవిష్యత్ రక్షకులుగా ఐక్యంగా నిలబడదామని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ అనేది సమాఖ్య వాదంపై కేంద్రం చేస్తున్న దాడి అని స్టాలిన్ స్పష్టం చేశారు. గతంలో ఎంతో కష్టపడి జనాభా నియంత్రణ చేపట్టిన రాష్ట్రాలకు పార్లమెంటులో హక్కులు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు.

# నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

## మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి

హైదరాబాద్:మార్చి7(జర్నలిస్టు వార్త): త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.






## మానవత్వం చాటుకున్న సత్తుపల్లి ఎస్సైకవిత

సత్తుపల్లి/మార్చి7(జర్నలిస్టు వార్త):రోడ్డు ప్రమాదానికి గురైన ఇరువురిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు సత్తుపల్లి ఎస్సై కవిత తెలిపారు. శుక్రవారం ఎన్మార్ కు చెందిన కరిష్మా, సైదాబీ బైక్ రిజిస్ట్రేషన్ కోసం సత్తుపల్లి వచ్చి తిరిగి వెళ్తుండగ కిష్టారం ఓసి సమీపంలో బొగ్గు లారీ వెళ్తుండగా లేచిన దుమ్ము ధూళి కళ్ళలో పడటంతో కింద పడ్డారు. అటుగా వెళుతున్న ఎస్సై కవిత క్షతగాత్రులను ఆసుపత్రి తరలించి మానవత్వం చాటుకున్నారు.

## మాట ఇచ్చి మడుమతిప్పని పార్టీ కాంగ్రెస్

**ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన -ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్**





సత్తుపల్లి/మార్చి7(జర్నలిస్ట్ వార్త):
మాట ఇచ్చి మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సత్తుపల్లిఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం కొత్తూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలో గృహ నిర్మాణాలకు లబ్ధిదారులతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను స్థానిక నాయకులు గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మేక సతీష్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవముల ఆహ్వానం



భూపాలపల్లి/మార్చి7(జర్నలిస్ట్ వార్త):
రేగొండ మండలంలోని కోడవటంచ (కోటంచ) శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు మార్చి 09 తేదీ నుండి 16వ తేదీ వరకు జరుగు బ్రహ్మోత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుని ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వాన పత్రికను ఆలయ ఈవో మహేష్,చైర్మన్ బిక్షపతి ఆధ్వర్యంలో శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



రాయపర్తి/మార్చి7(జర్నలిస్ట్ వార్త):
మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డబోయిన ఎల్లయ్య కుమారుడు రెడ్డబోయిన వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,ఐరెడ్డి ఎల్లా రెడ్డి పరామర్శించి 8000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని సంపత్ నాయకులు ఉల్లెంగల నరసయ్య చిర్ర మల్లయ్య తుమ్మ భూపాల్ రెడ్డి బీరం వెంకట్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్ లేత ఆకుల రత్నాకర్ రెడ్డి పరుపాటి రత్నాకర్ రెడ్డి యాకూబ్ రెడ్డి వెంకన్న గూగుల్ చిర్రాములు చెడిపాక యాకయ్య చిర్ర రవి బోయిన సాంబరాజు కోల అనిల్ డాక్టర్ సంగం మండల అధ్యక్షులు బండ యాదగిరి కుమార్ యాకయ్య యాకయ్య పెంటయ్య వెంకటయ్య బోయిన కుమార్ కొమురయ్య బచ్చలి యాకయ్య గాడి పెల్లి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలగా మారిన మినీ ట్యాంక్ బండ్

**ప్రస్తుత ప్రభుత్వంలోనైనా పూర్తి చేయాలంటున్న భక్తులు**





పర్వతగిరి/మార్చి 7(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నారం షరీఫ్ దర్గా చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా మార్చడానికి గత ప్రభుత్వం ప్రతిపాదించింది. దర్గాకు వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని పంచడానికి గాను మినీ ట్యాంక్ బండ్ నిర్మించాలని నిర్ణయించారు. చెరువు కట్టను ఒకవైపు వెడల్పు చేసి, మరోవైపు మట్టితో నింపి చదును చేశారు. దానిపై బీటీ రోడ్డు వేయాల్సి ఉండగా గాలికి వదిలేసారు. అంతే కాకుండా కట్టకు ఇరువైపులా చెట్లను నాటి బెంచీలు, లైటింగ్ ఏర్పాటు చేసి సుందరీకరణ పనులు చేపట్టడానికి గత ప్రభుత్వం సుమారు రూపాయలు రెండు కోట్ల నిధులను మంజూరు చేసింది. కేవలం చెరువును కట్ట వెడల్పు చేసి అంతటితో చేతులు దులుపుకున్నారు. దీంతో మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ కలగా మారిపోయింది. పనులు చేపట్టి ఏళ్ళు గడుస్తున్న పూర్తి చేసిన పాపాన పోలేదు. చెరువు కట్ట అస్తవ్యస్తంగా నిర్మించడంతో వర్షాలు కురిసినప్పుడు చెరువుకట్ట పలుచోట్ల కోతకు గురైంది. చెరువు కట్ట మొత్తం మలమూత్ర విసర్జనకు వేదికగా మారింది. ప్రభుత్వం మారడంతో పనులను నిర్లక్ష్యంగా వదిలేశారని భక్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా మినీ ట్యాంక్ బండ్ పనులపై దృష్టి సారించి పూర్తి చేయాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

# అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన

**-రాష్ట్ర రెవెన్యూ, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-రాబోయే 10 రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత పంపిణీ పూర్తి**

**-మార్చి నెలాఖరు నాటికి అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాం**








ఖమ్మం జిల్లా/మార్చి7(జర్నలిస్ట్ వార్త):
అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించారు. ముందుగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కూసుమంచి మండలానికి చెందిన (27) మందికి, తిరుమలాయ పాలెం మండలానికి చెందిన (52) మందికి కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడి ప్రభుత్వం రావాలని, ఇందిరమ్మ రాజ్యం పాలన కావాలని, అందరి దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి సరిగ్గా 15 నెలలు పూర్తయిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సాధ్యమైనంత మేరకు కొన్ని పూర్తి చేశామని అన్నారు. ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పైలట్ ప్రాజెక్టు క్రింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 10 రోజులలో ఇందిరమ్మ మొదటి విడత పంపిణి పూర్తి చేస్తామని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని మంత్రి తెలిపారు. మహిళలకు భరోసా కల్పించే విధంగా ప్రజా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. మహిళలకు ప్రయోజనం చేకూర్చేలా ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేని కారణంగా తులం బంగారం కొద్దిగా సమయం పడుతుందని, అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యత కల్పిస్తు పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తూ, రైతులకు, మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా 55 వేల 562 ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. పేదలకు మంచి జరిగే కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో దేవుని దయతో ఇచ్చిన ప్రతి హామీ ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. అనంతరం కూసుమంచి మండలం తుర్కగూడెం లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 20 లక్షలతో, కేశవపురం గ్రామంలో 10 లక్షలతో, గోపాలరావు పేట (జీళ్ల చెరువు జి.పి)లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులు 10.4 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, జెడ్పీపి నిధులు 9 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరుపుల ఫ్యాక్టరీ దగ్ధం

**-సుమారు కోటి. 30 లక్షల విలువ మేర ఆస్తి నష్టం.**







తల్లాడ/మార్చి7(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలంలోని మల్లవరం రోడ్డులో కనకదుర్గమ్మ దేవాలయం సమీపంలో పరుపులు ఫ్యాక్టరీలో ప్రమాద వశతూ అగ్ని ప్రమాద సంబవించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం తల్లాడ మండలానికి చెందిన వస్త్రం మద్దిరామయ్య కి చెందిన పరుపులు ఫ్యాక్టరీలో సుమారు మధ్యాహ్నం 3గంటల సమయంలో విద్యుత్ వైర్లు తెగి ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ సంభవించి ఫ్యాక్టరీలో మంటల చెలరేగి పార్టీలో ఉన్న సరుకంతా, ఒక వ్యాన్ పూర్తిగా దగ్ధమై పోయింది ఇది గమనించిన స్థానికులు ట్యాంకర్ల సహాయంతో నీరు తరలించి మంటలు అదుపు చేయడానికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న సత్తుపల్లి,ఖమ్మం ప్రాంతాల నుండి అగ్గిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలు పూర్తిగా అదుపు చేశారు. ఈ ఘటనలో పరుపుల తయారీ మిషనరీ, సామాగ్రి, ముడి సామాగ్రి పూర్తిగా కాలిపోయాయని ఒక కోటి 30 లక్షలు మేరకు ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు అధికారులను వేడుకుంటున్నారు.

## మిరాకిల్ మైండ్స్ వినూత్న రీతి లో స్పోర్ట్స్ మీట్







సత్తుపల్లి/మార్చి7(జర్నలిస్టు వార్త): విద్యార్థులను అభివృద్ధి దిశలో నడిపించాలనే భావంతో నిత్యం ఏదో ఒక నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన స్థానిక సత్తుపల్లిలోని మిరాకిల్ మైండ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ శుక్రవారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాని మండల విద్యాశాఖాధికారి రాజేశ్వరరావు రిబ్బన్ కత్తిరించి స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే పోటీతత్వం అలవర్చుకోవాలని, ఓడిపోవడం, గెలవడం గురించి ఆలోచించకుండా మొదట ప్రయత్నించడాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పిల్లలు క్రమశిక్షణగా పెరెడ్ నిర్వహించడాన్ని వారు అభినందించారు. సంబంధిత క్రీడలను స్వయంగా ఆడి ఆయా క్రీడా ప్రాంగణాలను విద్యాశాఖాధికారి ప్రారంభించారు. ఉదయం నుండి ఆయా క్రీడలలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులు చూపిన ప్రతిభకు తల్లి దండ్రులు సైతం ముగ్ధులయ్యారు. అనంతరం స్కూల్ చైర్మన్ డెన్ని ఇజ్రాయెల్ మాట్లాడుతూ అన్ని ఆటలలో మొదట ప్రవేశం ఉంటే ప్రావీణ్యం సాధించటం తేలికేనని,తమ స్కూల్ పిల్లలను అన్ని రంగాలలో అగ్ర భాగాన నిలపాలనేదే తమ లక్ష్యమని





# అత్యవసరమైతేనే ప్రజలు బయటకు రావాలి



**-రానున్న రోజుల్లో గరిష్ట స్థాయిలోకి ఉష్ణోగ్రతలు**
**-పిహెచ్ సీలో వడదెబ్బపై అవగాహన - డాక్టర్ రత్న మనోహర్**

తల్లాడ/మార్చి7(జర్నలిస్ట్ వార్త): వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయట ఉండకుండా నీడ ప్రదేశంలో ఉండాలని తెలియజేశారు.ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా ఉండాలంటే అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దన్నారు. ఎండల్లో బయటకు తిరిగితే శరీరంలోని ఖనిజాలు,నీటి శాతం తగ్గిపోతుందాని తెలిపారు. ప్రజలు ఉదయం 11 గంటల వరకు పనులు చూసుకొని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకొవలన్నారు. సాయంత్రం నాలుగు గంటల తర్వాత మాత్రమే బయటకు రావాలని ఎండలో తిరిగేటప్పుడు తలకు టోపీ,గొడుగు ధరించాలని సూచించారు.శరీరంలోని ఖనిజ లవణాలు,నీరు చెమట రూపంలో బయటికి పోవడం వల్ల మనిషి డిహైడ్రేషన్ కు గురి అవ్వటం జరుగుతుందని, అందుకని ప్రజలు ఎక్కువగా ద్రవాహరాలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మజ్జిగ,నిమ్మరసం,కొబ్బరి బొండాలు,తాటి ముంజలు, పుచ్చకాయ మొదలైన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం పెరిగి వడదెబ్బ బారిన పడకుండా ఉంటారని వివరించారు. ప్రజలు ఈ వేసవికాలంలో శరీరంలో వేడిని పెంచే పదార్థాలు ముఖ్యంగా మద్యపానం,ధూమపానం, మాంసాహారం,నూనె ఎక్కువగా ఉన్న పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్నపిల్లలు,వృద్ధులు, క్యాన్సర్ పేషెంట్లు,షుగర్ పేషెంట్లు వడదెబ్బకు గురయ్యే



అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఇటువంటివి వారు ఎట్టి పరిస్థితులలో వేడి ఎక్కువగా ఉన్న సమయంలో బయటికి రాకుండా ఉండటం మంచిదన్నారు.
ప్రజల శరీరం ఎండ బారిన పడకుండా ఉండాలంటే ఖద్దరు దుస్తులు ధరించాలని సూచించారు. ఆశా ,అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ ద్రావణం ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని, ఎవరికైనా అవసరమైన వారు ఆరోగ్య కేంద్రాలలోని ఓఆర్ఎస్ ద్రావణమును తీసుకోవాలని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ విజయ్,హెల్త్ సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య,భద్రమ్మ, ఆస్పత్రి సిబ్బంది సురేష్, కళావతి,సునీత,త్రివేణి, జ్యోతి మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలకు స్వాగతంపలికిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్





కల్లూరు/మార్చి7(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి నియోజకవర్గం గోదావరి జిల్లాలు రావటంతో శుక్రవారం ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కొబ్బరికాయ కొట్టి, పసుపు కుంకుమలు కలిపి స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ కల్లూరు మండలం కప్పలబంధం గ్రామంలో నాగార్జున సాగర్ ప్రధాన కాలువ వద్ద ఉన్న మధిర కాలువ రెగ్యూలెటర్ సమీపంలో గోదావరి జిల్లాలకు పసుపు,కుంకుమ, పూలు చల్లి స్వాగతించామని తెలిపారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. సీతారామ ఎత్తిపోతల పథకం కింద సత్తుపల్లి నియోజకవర్గంలో ఆయకట్టు స్థిరీకరణ వివరాలు మొత్తం ఆయకట్టు 81,819ఎకరాలు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు 21వ ప్రధాన బ్రాంచ్ కాలువ కి మీ 55. 000నుండి 101.360 వరకు,వేంసూరు, పెనుబల్లి మండలాల ఆయకట్టు కింద 5733 ఎకరాలు ఉన్నాయన్నారు.కల్లూరు తల్లాడ ఆయకట్టు కింద 19159 ఎకరాలు,మధిర బ్రాంచ్ కాలువ 0.000 కిమీ నుండి 22.750 వరకు ఆయకట్టు వ్యవసాయం భూమి ఉందని,కల్లూరు తల్లాడ మండలాలు కింద సాగు భూమి 31069 ఎకరాలు కు గోదావరి జలాలు అందుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్, నాగార్జున సాగర్ ఈ.ఈ లక్ష్మి నారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు,బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు,లక్కినేని కృష్ణా,కొండపల్లి శ్రీమన్నారాయణ,ఏనుగు సత్యం బాబు, మట్టా రామకృష్ణ, యాసా శ్రీకాంత్,మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి/మార్చి 7(జర్నలిస్ట్ వార్త):మండలంలోని జింకురామ్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుగులోత్ నంక్కు ఆనారోగ్యంతో మరణించగా శుక్రవారం ఆమె పార్థివ దేహాన్ని కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల ఎస్టి సేల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్,చెవ్వ కాశీనాథం,గిరి గాని రాజు, గుగులోతు యాకుబ్,గుగులోతు శ్రీనివాస్,గుగులోత్ శ్రీను, గుగులోత్ ప్రశాంత్,గుగులోత్ మోహన్,గూగులోతు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి





**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి/మార్చి7(జర్నలిస్ట్ వార్త):ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ పూర్తి చేయు అంశంపై మున్సిపల్, పంచాయతీ అధికారులకు ఒక శిక్షణ కార్యక్రమం నిర్వహించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత ఇంటి స్థలాలు, లే అవుట్లు క్రమబద్ధీకరణకు జిల్లా వ్యాప్తంగా 8312 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తు దారునికి క్రమబద్ధీకరణ సమాచారం ఇవ్వాలని, సోమవారం మున్సిపాలిటీతో పాటు అన్ని మండలాల్లో దరఖాస్తుదారులతో సమావేశం నిర్వహించి క్రమబద్ధీకరణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ అమలులో వేగం పెంచే కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరులోగా ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. రాయితీ ఈ నెలాఖరు వరకు మాత్రమే వర్తిస్తుందని దరఖాస్తు దారులు ఈ వన్ టై రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మున్సిపల్, పంచాయతి కార్యాలయాల్లో దరఖాస్తుదారుల సౌకార్యార్థం హెల్ప్ డెస్క్, కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోజువారీగా దరఖాస్తులు క్రమబద్ధీకరణను సమీక్షించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు అధికంగా ఉన్న మండలాల్లో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలు వెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం తగు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.
ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కడియం ఒత్తిడితోనే సిఐ,ఎస్ఐ రమేష్ ను కొట్టారు

**- తెలంగాణ ప్రొడక్షన్ ఫోరం వ్యవస్థాపకులు చిలుక ప్రవీణ్**





**ధర్మసాగర్ /మార్చి7(జర్నలిస్ట్ వార్త):**
స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఒత్తిడితోనే సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారని హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని జానకపురం గ్రామానికి చెందిన కురుసపల్లి రమేష్ టిఆర్ఎస్ నాయకులపై ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై జానీ పాషాలు చేయించడం జరిగిందని తెలంగాణ ప్రొడక్షన్ ఫోరం వ్యవస్థాపకులు చిలక ప్రవీణ్ అన్నారు. ధర్మసాగర్ అమరవీరుల స్థూపం వద్ద శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బిఆర్ఎస్ పార్టీ మరి కాంగ్రెస్ పార్టీలో చేరి నియోజకవర్గంలో నీ యువకులను పోలీసులతో కొట్టిస్తూ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. కడియం యువసేన పేరుతో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్లో జానకిపురం గ్రామానికి చెందిన రాజిరెడ్డి రమేష్ పై ఫిర్యాదిస్తే విచారించి కేసు పెట్టాలి తప్ప బూతు మాటలు తిడుతూ కొట్టడం సరైన చర్య కాదని అన్నారు ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కడియం ఆదేశాల మేరకే పని చేస్తున్నారు తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు. ఈ నియోజకవర్గంలో కడియం ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని ఘన్పూర్ ప్రజలు కడియం శ్రీహరిని ఇంటికి పంపెయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తానని ఇట్టి సంఘటనపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రొడక్షన్ ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి /మార్చి7(జర్నలిస్ట్ వార్త):
పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మున్సిపల్, గ్రామ పంచాయతిల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ, సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించుట, వేసవిలో మొక్కల సంరక్షణ చర్యలు తదితర అంశాలపై మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి, పొడి వ్యర్దాలు సేకరణ జరగాలని ఆదేశించారు. వ్యర్దాలు ఆరుబయట వేస్తే జరిమానాలు విధించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చికెన్, చేపలు, మాసం విక్రయించే వ్యాపారులకు అలాగే నిత్యావసర సరుకులు విక్రయించే వ్యాపారులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలు చేయొద్దని నోటీస్ జారీ చేయాలని సూచించారు. నాన్ వెజ్ వ్యర్దాలు రహదారుల వెంబడి వేస్తున్నారని, నోటీసులు జారీ చేసి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టం ప్రకారం జరిమానా విధించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిశుభ్రతా నిబం%శ్రీ%ధనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సేకరించిన వ్యర్థాలతో డంపింగ్ యార్డుల్లో వర్మీ కంపోస్టు తయారీ చేయాలని, అట్టి వర్మీ ఎరువులు మొక్కలకు.వినియోగించాలని తెలిపారు. వ్యర్థాలను ఆదాయ వనరుగా మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.వేసవి నేపథ్యంలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, వాటికి సమయానికి నీరు అందేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ట్యాంకర్ల లో నీరు వేడిగా ఉంతుందని, అలాంటి నీళ్లు మొక్కులకు పోయడం వల్ల చనిపోతాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంజూరునగర్ నుండి సింగరేణి నివాస గృహాలకు వెళ్లే దారిలో వ్యర్దాలు వేస్తున్నారని, నియంత్రణ చర్యలు చేపట్టాలని, వ్యర్దాలు వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫంక్షన్ హాళ్లు, మద్యం దుకాణాల వద్ద వ్యర్దాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యర్దాలు కాల్చితే కఠిన చర్యలు తీసుకోవడంతో జరిమానా విధించాలని, నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. వ్యాపారులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలు చేయొద్దని నోటీస్ జారీ చేయాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టి జరిమానా విధించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపీఓలు, పంచాయతి కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హఠాత్తుగా ఓ కుటుంబంపై దాడికి పాల్పడిన వ్యక్తులు

- ఎన్నాళ్ళున్నా చంపుతామని బెదిరింపులు
- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితులు
- చికిత్స నిమిత్తం ఎంజీఎం తరలించిన పోలీసులు

పర్వతగిరి/మార్చి 7(జర్నలిస్ట్ వార్త): ఏకంగా ఇంట్లోకి చొరబడి ఓ కుటుంబంపై దాడికి పాల్పడిన ఘటన శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గూడెల్లి పద్మ అమె ఇద్దరు కుమారులు గూడెల్లి రంజిత్ గూడల్లి వెంకటేష్ ఉన్నారు.. వారిపై హఠాత్తుగా ఇంట్లోకి చోరబడి మమునూర్ గ్రామానికి చెందిన వారు దాడికి పాల్పడ్డారు. మండల కేంద్రానికి చెందిన పద్మ, తోటి కోడళ్ళు అత్త ఉప్పలమ్మ బాగోగులను గూర్చి మాట్లాడుకోవడానికి వచ్చి సంబంధం లేని వ్యక్తి గతంలో క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తితో పాటు మూకుమ్మడిగా ఇటుక పెళ్ళలతో దాడికి పాల్పడగా పద్మ, అతని కుమారులకు గాయాలయ్యాయని తెలుపుతున్నారు. ఎన్ని రోజులున్నా పద్మ కుటుంబ సభ్యులను చంపుతామని బెదిరించడంతో బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా చికిత్స నిమిత్తం ఎంజీఎం హాస్పిటల్ కు తరలించినట్లు సమాచారం.

# అధికార దుర్వినియోగానికి పాల్పడిన సీఐ,ఎస్సైలను సస్పెండ్ చేయాలి

**జనసేనపార్టీ ఇంచార్జ్ గాదె పృథ్వి**



ధర్మసాగర్/మార్చి7(జర్నలిస్ట్ వార్త):
అధికార దుర్వినియోగానికి పాల్పడిన ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ జాని పాషాలను సస్పెండ్ చెయ్యాలని స్టేషన్ ఘనపూర్ జనసేనపార్టీ ఇంచార్జ్ గాదె పృథ్వి అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు నియోజకవర్గంలోని ధర్మసాగర్ మండలం జానకిపురం గ్రామానికి చెందిన కుర్సపెల్లి రమేష్ అనే వ్యక్తిని అమానుషంగా చితకబాదిన ధర్మసాగర్ సీఐ ప్రవీణ్, ఎస్సై జానీపాషాలను విధులనుండి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి పోలీసు ఉన్నతాధికారులను కోరడం జరిగిందని తెలిపారు సీఐ ప్రవీణ్, ఎస్సై జానీపాషాలు ఎమ్మెల్యేకు ఊడిగం చేయాలనుకుంటే ఉద్యోగం మానేసి ఎమ్మెల్యే కడియం భజన చేయాలన్నారు. అంతే కానీ చట్టాన్ని కాపాడే పోలీస్ ఉద్యోగంలో ఉంటూ అధికార పార్టీకి తొత్తులుగా మారి అధికార దుర్వినియోగానికి పాల్పడడం దారుణమన్నారు.నిందితుడు పై చట్టప్రకారం కేసు పెట్టి రిమాండ్ చేసే అధికారం మాత్రమే పోలీసులకు ఉందని బాధితుడిపై విచక్షణరహితంగా దాడి చేసే హక్కు లేదన్నారు.కుటుంబ సభ్యులను తిడుతూ బాధితుడిని కించపరిచే విధంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

# పుణ్యం ఉంటుంది సారూ

## రోడ్డు వేసి ఆదుకోండయ్యా..!

**- సంవత్సరాలుగా దుమ్ము వ్యాపిస్తుంది - వాహనదారులతో పాటు స్థానికులకు ఒకే ఇబ్బంది**





**సత్తుపల్లి మార్చి7(జర్నలిస్ట్ వార్త):**

సత్తుపల్లి నియోజకవర్గ మర్లపాడు హై స్కూల్ కందుకూర్ రోడ్డు నుండి మర్లపాడు సెంటర్ వరకు ఒక కిలోమీటర్ లింక్ రోడ్డు మిగిలిపోయింది. ఆ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేయకుండా రోడ్డున తవ్వి అలానే వదిలేశారు. వదిలేసిన సమయం నుంచి ఇప్పటివరకు రోడ్డు ఉసెత్తిన నాధుడే లేకపాయే ఎమ్మెల్యే సారూ పుణ్యముంటది కాస్త రొడ్డువేసి ఆదుకోండయ్య అంటూ బాధితులు వేడుకుంటున్నారు. సంవత్సరాల సమయం నుంచి నేటి వరకు రోడ్డు పరిస్థితి అదోలా తయారయ్యింది. ప్రతిరోజు వాహనాల రాకపోకల మధ్య దుమ్ము లేచి సహజంగా జీవించలేక పోతున్నామని వాపోతున్నారు. సమస్యాత్మకంగా తయారైన ఆ ప్రాంతంలోనే పాఠశాల ఉంది. పాఠశాలకు వచ్చే ముందు, తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో రోడ్డుపై తాండవం చేస్తున్న దుమ్ము కారణంగా ఎలాంటి ప్రమాదాలు తలెత్తుతాయో తెలియని అయోమయ పరిస్థితి ఆ ప్రాంతంలో నెలకొంది. పాఠశాలకు వెళ్లిన విద్యార్థులకు ఈ ప్రమాదం సంభవిస్తుందో అన్న భయాందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాణాలు అర చేతుల్లో పెట్టుకుని జీవిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. సత్తుపల్లి, భీమవరం, మర్లపాడు సెంటర్ వరకు డబల్ రోడ్డు సాంక్షన్ అయ్యి దాదాపు 2 సంవత్సరాలు గడుస్తున్నా ఒక్కరూ పట్టించుకునేందు సాహసించలేదు అంటున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రజలు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ ప్రయోజనమే లేకపోయిందంటున్నారు. అలాంటి పరిస్థితి వ్యాపించి చాలాకాలంగా నివాస ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు నిరంతరం దుమ్ముతో యుద్ధం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యను పరిష్కరించే విధంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి, తక్షణమే విధులు నిర్వర్తించేలా ఆదేశాలు జారీ చేసి నియోజకవర్గ ప్రజలను ఆదుకోవాలని ఎమ్మెల్యేని వేడుకుంటున్నారు.

### ప్రమాదాలు జరుగుతున్నాయి

సమస్యాత్మకమైన దారిలో తాండవం చేస్తున్న దుమ్ము కారణంగా వాహనదారులు, స్థానికులు ప్రతిరోజు భయపడుతూనే జీవిస్తున్నారు. దీనికి తోడు అధికంగా వాహనాలు తిరుగుతూ అక్కడక్కడ ప్రమాదకర గుంతలు ఏర్పడి వాహనదారులు పడుతూ లేస్తూ ప్రయాణిస్తున్నారు. గతంలో పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. పాఠశాల నుంచి తమ ఇంటికి వెళుతున్న క్రమంలో విద్యార్థులకు ఏదైనా వాహనాల కారణంగా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. ఏదైనా ప్రమాదం సంభవించక మునుపే నివారణ చర్యలు చేపట్టి, రోడ్డు మరమ్మతు పనులను పూర్తిచేసేలా, వాహనదారులను దారి మళ్లించేలా సహాయక చర్యలు చేపట్టాలని స్థానికుల కోరుతున్నారు.

### రోడ్డు పనులు చేపట్టి సమస్యలు తొలగించండి

రోడ్డు నిర్మాణ పనులు సాంక్షన్ కాకపోతే అదో గోల, సాంక్షన్ అయిన తర్వాత నిర్మాణం చేపట్టడానికి సమస్య ఏంటో అర్థం కావడం లేదని స్థానికులు పరసా రాంబాబు అంటున్నారు. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ఆ ప్రాంతంలో ప్రజలు ఒక్కరైనా భయపడకుండా జీవించే పరిస్థితి లేకపోయిందన్నారు. అటు వాహనదారులు ఇటు విద్యార్థులు, స్థానికులు, నివాస ఇళ్ళల్లో దుమ్ముచేరి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితి మరెవ్వరికీ, ఏ ప్రాంత ప్రజలకు దాపురించకూడదని కోరుకుంటున్నారు. ఇంకా చెప్పాలంటే మర్లపాడుకు చెందిన రైతు సమస్యాత్మకమైన ఇదే దారిలో గుంతలు ఏర్పడి ప్రమాదవశాత్తు రైతు గాయపడినట్లు చెప్పారు. ప్రస్తుతం మా రైతు హైదరాబాదులోని ఓ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని చెబుతున్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఇలాంటి పరిస్థితులు





ఎదుర్కొంటుంటే ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టి రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితులు చోటుచేసుకుని స్థానికులు, వ్యాపారస్తులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్న పరిస్థితి నుంచి వారికి విముక్తి కల్పించి, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని రోడ్డు పనులు చేపట్టనున్నారా? వేచి చూడాల్సిందే మరి..

# పీఎం శ్రీ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

- **విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ నూతన ఉత్సాహం**
- **సరైన రీతిలో విద్యా బోధనందించిన తోటి విద్యార్థులు**
- **ఉపాధ్యాయులే ఆశ్చర్యపడేలా విద్యార్థుల ప్రజెంటేషన్**
- **ఉపాధ్యాయులుగా వ్యవహరించడంలో ఒకరిని మించి మరొకరు**
- **భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తినే ఎంచుకుంటామన్న విద్యార్థులు**









వర్ధన్నపేట/మార్చి 7(జర్నలిస్ట్ వార్త):

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అదే పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ పాఠశాల ఆవరణంలో నూతన ఉత్సాహం నెలకొంది. ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న క్రమంలో క్రమశిక్షణతో చదువుకుంటున్న విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడమంటే మామూలు విషయమేమీ కాదు. చెప్పిన పాఠాలను గుర్తుపెట్టుకుని పరీక్షల్లో వ్రాయడమే ఒక అద్భుతమైతే, విన్న పాఠాలను గుర్తుపెట్టుకోవడమే కాకుండా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి, ఎంతో చక్కటి ప్రజెంటేషన్ అందించారు. ఒక్కరోజు ఉపాధ్యాయుల పాత్రను పోషించిన విద్యార్థుల ప్రజెంటేషన్ గమనించిన ఉపాధ్యాయులు వారిని ఎంతగానో అభినందించారు. సంవత్సరం పాటు వారు బోధించిన విద్యను ఈ విధంగా విద్యార్థులు గుర్తు పెట్టుకొని, ఒకరిని మించి మరొకరు అన్న రీతిలో వ్యవహరించిన విద్యార్థుల ప్రజెంటేషన్ విధానానికి మంత్రముగ్ధులైనారు. అనంతరం పాఠశాల ఆవరణంలో సమావేశమైనారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించిన మల్లెపాక శివమణి కుమార్ మాట్లాడుతూ ఉదయాన్నే లేచి, సమయపాలన పాటించి పాఠశాలకు హాజరు కావడం, క్రమశిక్షణ, విజ్ఞానం కలిగి పాఠాలను బోధించే ఉపాధ్యాయ బాధ్యతలు తనతోపాటు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన వారిని ఆలోచింపజేశాయని అన్నారు. ప్రాథమిక దశలోనే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, భవిష్యత్తు ప్రణాళికలకు బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తినే ఎంచుకొని సంకల్పంతో చదువుకుంటామని తనతో పాటు తోటి మిత్రులు వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి మాట్లాడుతూ ఒక్కరోజు పాటు తమ తమ స్థానాల్లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం వారి ప్రతిభకు ఓ నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు చక్కటి వస్త్రధారణ, సమయపాలన పాటించి, క్రమశిక్షణతో పాఠశాలను నిర్వహించడం అభినందించాల్సిన విషయం అన్నారు. బోధించిన పాఠాలను ఇంత చక్కగా గుర్తు పెట్టుకొని ప్రదర్శిస్తున్నారంటే సంవత్సరమంతా బోధించిన పాఠాలు వృధా కాలేదని విద్యార్థులు నిరూపించారని వివరించారు. సమావేశానంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పాఠశాల ఆవరణమంతా అలరించాయి. అనంతరం ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు బహుమతులను బహుకరించారు. పాఠశాల ఉపాధ్యాయులుగా వ్యవహరించిన వారిలో ప్రధానోపాధ్యాయులుగా మల్లెపాక శివమణి కమార్, మండల విద్యాశాఖ అధికారిగా అంబటి శాశ్విత, జిల్లా విద్యాశాఖ అధికారిగా నీలం జితేందర్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులుగా నిఖిల్, రితిక్, అంజుమ్, గణేష్ రాజేష్ భాస్కర్ అంజలి, వినయ్ శ్రీ అవంతిక వ్యవహరించారు. బహుమతుల ప్రదానం చేసిన ఉపాద్యాయులు మిఠాయిల పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు పి.తిరుమల, కె.నర్సింహ రాములు, యల్. శ్రీధర్, యన్. కవిత, డి.వేణు ఉన్నారు





